అలంకార ప్రాయంగా వాటర్ ఫ్రిజ్

మంథని బస్టాండ్‌లో అలంకారప్రాయంగా ఉన్న వాటర్ ఫ్రిజ్

మంథని, మే 29: మంథని ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన వాటర్ ఫ్రిజ్ అలంకార ప్రాయంగా మారింది. ప్రయాణికుల దాహం తీర్చేందుకు మంథని ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన వాటర్ ఫ్రిజ్ ఎప్పుడూ చూసినా ప్రయాణికులకు మాత్రం ఉపయోగంలోకి రావడం లేదు. దీంతో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో చేసేదేమీ లేక దాహం తీర్చుకునేందుకు పక్కనున్న షాపుల్లో వాటర్ బాటిళ్లు కొనుక్కొని తాగుతున్నారు. ఎండలు దంచి కొడుతున్న తరుణంలో బస్టాండ్‌లో చల్లని తాగునీరు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ చల్లని నీరు అందుబాటులో ఉంటే తమకు గిరాకీ ఉండదనే ఉద్దేశంతో బస్టాండ్‌లో షాపులు నిర్వహించే వారు ఫ్రిజ్‌ను నడవకుండా చేస్తున్నారని కొంత మంది.. ఆర్టీసీ అధికారులు మనకెందుకులే అని పట్టించుకోకుండా ఉంటున్నారని మరికొంత మంది చర్చించుకుంటున్నారు. దీనిపై మంథని ఆర్టీసీ డిపో రాజశేఖర్‌ను వివరణ కోరగా ప్రయాణికులకు తాగునీరు అందించేందుకు రోజూ 24 క్యాన్ల వరకు ఫ్రిజ్‌లో పోయిస్తున్నామని, ఎండ కారణంగా నీళ్లు త్వరగా అయి పోతున్నాయన్నారు. తాగునీరు నిత్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

యంత్రాల వినియోగంతో ఉత్పత్తి పెంచాలి

రామగిరి మే 29 : యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి, నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలని డైరెక్టర్ (ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్) డీ సత్యనారాయణ రావు సూచించారు. ఏఎల్పీని బుధవారం సందర్శించిన అనంతరం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. లాంగ్ వాల్, 3 సీమ్, 4సీమ్ పనుల పురోగతిపై చర్చించారు. అనంతరం 3వ సీమ్ లో నడిచే పనులను పరిశీలించారు. యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. అధికారులకు పలు సలహాలు,సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి కే.నాగేశ్వరరావు, ఏరియా ఇంజినీర్ బీ సీతారామం, ప్రాజెక్ట్ ఇంజినీర్ టీ రఘురాం, పర్చేజ్ డీజీఎంపీడీ సుధాకర్, ఎస్‌వో ఏకే జనార్దన్ పాల్గొన్నారు.

జేఎన్టీయూలోని కౌంటింగ్ హాల్ వద్ద ఆర్డీవో, అధికారులు

కౌంటింగ్ హాల్ పరిశీలన

రామగిరి, మే 29: జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలోని స్ట్రాంగ్ రూము, కౌంటింగ్ హాళ్లను మంథని ఆర్డీవో హనుమా నాయక్ బుధవారం పరిశీలించారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ధర్మపురి, పెద్దపల్లి, రామగుండం, మంథని సెగ్మెంట్ల కౌంటింగ్ ప్రక్రియ జేఎన్‌టీయూ కళాశాలలో జరుగుతుందన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల పటిష్ట భద్రతా వ్యవస్థేర్పాటు చేసామని, అనుమతి లేకుండా ఎవరు లోనికి వచ్చే వీలు లేదన్నారు. స్ట్రాంగ్ రూము మొత్తం సీసీ టీవీల పర్యవేక్షణలో ఉందన్నారు. స్ట్రాంగ్ రూమును పర్యవేక్షించడానికి గెజిటెడ్ స్థాయి అధికారిని నియమించారన్నారు. తహసీల్దార్ రాంచందర్ తదితరులున్నారు.

గ్యాస్ ఏజెన్సీ తనిఖీ

ఫర్టిలైజర్‌సిటీ, మే 29: పట్టణంలోని శివాజీనగర్‌లోని రవితేజ హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీని బుధవారం జిల్లా సివిల్ సప్లయి ఆఫీసర్ ప్రేమ్‌కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది తనిఖీ చేపట్టారు. రికార్డులు, గ్యాస్ సిలిండర్లను తనిఖీ చేసిన అధికారులు వ్యత్యాసాలను గుర్తించినట్లు తెలిపారు. అనంతరం ఏజెన్సీపై కేసున మోదు చేసినట్లు జిల్లా సివిల్ సప్లయి ఆఫీసర్ పేర్కొన్నారు.

ఆవిర్భావ వేడుకలు వైభవంగా నిర్వహించాలి

రామగిరి : మాట్లాడుతున్న ఆర్జీ-3 జీఎం

గోదావరిఖని,మే 29: రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను వైభవంగా నిర్వహించాలని ఆర్జీ-1 అధికారులు సూచించారు. ఈ మేరకు సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించి పాఠశాలల ప్రిన్సిపాల్, నృత్య కళాకారులతో కమిటీ అధికారులు బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జూన్ 2న స్థానిక సింగరేణి స్టేడియంలో వేడుకలు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 31న సాయంత్రం మహిళలకు ఆటల పోటీలు ఉంటాయనీ, జూన్ ఒకటో తేదీన దీపాలంకరణతో కూడిన రంగవల్లులు, ఆర్‌సీవోఏ క్లబ్‌లో ఉంటాయన్నారు. 2న స్టేడియంలో తినుబండారాల స్టాల్స్, ఉత్తమ ఉద్యోగులకు సన్మానం, కళాకారుల ధూంధాం, కల్చరల్ షో ఉంటుందన్నారు. ఏజీఎం లక్ష్మీనారాయణ, పీఎం కిరణ్‌బాబు, సీనియర్ పీవో శ్రావణ్‌కుమార్ తదితరులున్నారు.

రామగిరి, మే 29: రాష్ట్ర ఆవిర్భావ వేడుకల నిర్వహణపై ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు వివిధ గనులు, విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జూన్ 2న అన్ని గనులు, విభాగాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేయాలన్నారు. రాణిరుద్రమదేవి స్టేడియం ముందు గల అమరవీరుల స్తూపంతో పాటు తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ చిత్రపటానికి పూలతో నివాళులర్పించనున్నట్లు తెలిపారు. అనంతరం తెలంగాణ రన్ జీఎం కార్యాలయం వరకు ఉంటుందన్నారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, తిను బండారాల స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఎస్‌వోటూ జీఎం రఘుపతి, సత్యనారాయణ, ఇంజినీర్ ఎలీషా, రాధాకృష్ణ, శ్రీనివాసులు, పద్మరాజు, డీజీఎం చంద్రశేఖర్, పీఎం రవీందర్‌రెడ్డి, జనార్దన్ రెడ్డి, లక్ష్మీనారాయణ ఉన్నారు.

నేడు మహిళలకు ఆటల పోటీలు

యైటింక్లయిన్‌కాలనీ, మే 29 : రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఆర్జీ-2 ఏరియా ఆధ్వర్యంలో మహిళలకు ఆటలపోటీలు నిర్వహించనున్నట్లు డీజీఎం(ప) జీ రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం ఎన్‌సీవోఏ క్లబ్‌లో ఉదయం 10గంటలకు లేడీస్ క్లబ్ సభ్యులకు ఆటల పోటీలు, సాయంత్రం 4 గంటలకు మహిళా ఉద్యోగులకు జీఎం కార్యాలయ ఆవరణలో ఆటల పోటీలు ఉంటాని వివరించారు. 31న ఉదయం 9గంటలకు 8వ కాలనీ, పోతన కాలనీ మహిళలకు సీఈఆర్ క్లబ్‌లో ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విజేతలకు జూన్ 2న బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. మహిళలు సకాలంలో వచ్చి ఆటల పోటీలలో పాల్గొనాలని కోరారు.

నకిలీ విత్తనాల అమ్మితే చర్యలు

ధర్మారం,మే 29 :రైతులకు నకిలీ విత్తనాలు అమ్మే వారిపై చర్యలు తీసుకుంటామని ఏవో ఎస్ఎంఎస్ పూర్ణిమ హెచ్చరించారు. ధర్మారంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండలంలోని పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్ వ్యాపారులతో బుధవారం సమావేశమై మాట్లాడారు. కల్తీ విత్తనాల విక్రయాలపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్నదన్నారు. కల్తీ విత్తనాలు విక్రయించినట్లు నిర్ధారణ అయితే వ్యాపారులపై చర్యలు తప్పవని, లైసెన్సులు కూడా రద్దు చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం మండల కేంద్రంలో పలు ఫర్టిలైజర్ దుకాణాలను స్థానిక పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. విత్తనాల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. వ్యాపారులకు సలహాలు, సూచనలు ఇచ్చారు.

రైతులకు అవగాహన

కమాన్‌పూర్, మే 29: విత్తన కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ములకపల్లి, పేరపల్లిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. పేరపల్లిలో ఏఈవో సురేశ్ మాట్లాడుతూ రైతులు అధీకృత డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. డీలర్ నుంచి కచ్చితంగా రశీదు తీసుకోవాలన్నారు.

బాలిక ఆత్మహత్య

ధర్మారం,మే29: నాయకంపల్లి గ్రామానికి చెందిన మైనేని మానస (15) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఎస్ఐ టీ సత్యనారాయణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఇటీవల విడులైన ఎస్సెస్సీ ఫలితాల్లో మానసకు 6.3 జీపీఏ మార్కులు వచ్చాయి. తనకు తక్కువ మార్కులు వచ్చాయని ఫలితాలు విడుదలైనప్పటి నుంచి మానస మదనపడుతుంది. దీంతో జీవితంపై విరక్తి చెందిన బాలిక బుధవారం ఇంట్లో కుటుంబ సభ్యులు ఎవరూ లేని సమయంలో దూలానికి ఉరేవేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తండ్రి రవి ఫిర్యాదు మేరకు శవ పంచనామా చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

విద్యార్థులను అభినందించిన అదనపు కలెక్టర్

విద్యార్థులను అభినందిస్తున్న అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్

పెద్దపల్లి, మే29: ఇంటర్నేషనల్ ఒలింపియాడ్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించిన పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులను అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో బుధవారం అభినందించారు. ఆరో తరగతి విద్యార్థులు అల్లాడి నవదీప్ 57వ ర్యాంక్, పెద్ది సాయి తేజ 76వ ర్యాంక్ , ఎండీ రేహాన్ 78వ ర్యాంక్ , సముద్రాల అభినవ్ 92వ ర్యాంక్, చాట్ల శ్రీమాన్ 111 వ ర్యాంక్, 8 వ తరగతి విద్యార్థి ఉట్నూర్ చక్రి ఇంటర్నేషనల్ 58వ ర్యాంక్ సాధించారు. వారికి మెడల్స్, సర్టిఫికెట్లు అందించి అభినందించారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించేందుకు కృషి చేసిన పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులను అభినందించారు. చైర్మన్ అల్లంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్ ఉన్నారు..

విచారణ జరిపించాలి

కోల్‌సిటీ, మే 29: రామగుండం నగర పాలక సంస్థలోని పారిశుధ్య విభాగంలో డీజిల్ గోల్‌మాల్‌పై విజిలెన్స్ విచారణ జరిపించాలని డీహెచ్‌పీఎస్ కార్యదర్శి రాజా రత్నం, రాష్ట్ర సమితి సభ్యుడు మద్దెల దినేష్, నగర కార్యదర్శి ఎర్రల రాజయ్య డిమాండ్ చేశారు. కార్పొరేషన్‌లోని 50 డివిజన్లలో చెత్త సేకరణకు వాహనాల్లో వారానికి 24 లీటర్ల డీజిల్ పోయాల్సి ఉండగా, 30 నుంచి 40 లీటర్ల వరకు డీజిల్ పోసినట్లు తప్పుడు బిల్లులు సృష్టించి ప్రజాధనాన్ని అప్పనంగా దండుకుంటున్నారని ఆరోపించారు. రామగుండం కార్పొరేషన్‌లో పారిశుధ్య విభాగం అవినీతికి కేంద్రంగా మారిందన్నారు. కొంత మంది ప్రజాప్రతినిధులు అండదండలతోనే ఆ విభాగం అధికారి అవకతవకలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని డీజిల్ కుంభకోణంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బీరప్పకు పూజలు

నాగవెల్లి పట్నం వద్ద రఘువీర్‌సింగ్, నల్ల మనోహర్‌రెడ్డి

జూలపల్లి, మే 29 : జూలపల్లిలో బీరప్పకమరాతి కల్యాణోత్సవాల్లో భాగంగా కురుమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఒగ్గు కళాకారులు నాగవెల్లి పట్నం వేశారు. ఆలయం ఆవరణలో అగ్నిగుండాలు ఏర్పాటు చేయగా, కొంత మంది భక్తులు నడుచుకుంటూ వెళ్లారు.కాగా దేవతామూర్తులకు మహిళలు ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు దారబోయిన నరసింహం బీరప్పను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు నల్ల మనోహర్‌రెడ్డి, గొట్టెముక్కుల సురేశ్‌రెడ్డి, పాటకుల అనిల్, పొట్టాల మల్లేశం, బొప్పెనపెల్లి మల్లేశం, కురుమ సంఘం గౌరవాధ్యక్షుడు చిగుర్ల బీరయ్య, అధ్యక్షుడు ఎల్కపెల్లి లచ్చయ్య, ఉపాధ్యక్షుడు బొప్పెనపెల్లి రవి, ప్రధాన కార్యదర్శి బండారి రమేశ్, కోశాధికారి గుంటి రాజమల్లు, సహాయ కార్యదర్శి గుంటి అశోక్, సలహాదారు బొప్పెనపెల్లి మల్లేశం పాల్గొన్నారు.

ఘనంగా రేణుకా ఎల్లమ్మ ఉత్సవాలు

ఓదెల, మే 29: గుంపులలో గౌడ కులస్తులు రేణుకా ఎల్లమ్మ తల్లి ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో ఈ పూజల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే విజయ రమణారావు ఉత్సవాల్లో పాల్గొని గౌడ కులస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను గౌడ కులస్తులు సన్మానించారు. కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వకీల్‌పల్లె ప్లాట్లలో తీరిన విద్యుత్ సమస్య

రామగిరి, మే 29: మండలంలోని పన్నూరు పంచాయతీ పరిధి వకీల్‌పల్లి ప్లాట్లలో కొంత కాలంగా ఓవర్ లోడుతో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నది. దీంతో ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపీటీసీ చిందం మహేశ్ ట్రాన్స్‌కో ఏఈ మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకవెళ్లారు. స్పందించిన ఏఈ మూడు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయించి బుధవారం వాటించి బిగించే పనులు చేపట్టారు. తాము అడిగిన వెంటనే సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపిన ఏఈకి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ అధికారులకు వినతి

మంథని, మే 29: లో వోల్టేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం అందించినట్లు పట్టణంలో గ్రంథాలయం ఏరియా ప్రజలు తెలిపారు. మంథని మున్సిపల్ పరిధిలోని గౌడ్స్‌వీధిలోని లైబ్రరీ ఏరియాలో వారం నుంచి లో కరెంట్‌తో ఉపకరణాలు సరిగ్గా పని చేయడం లేదన్నారు. ఫ్యాన్లు కూడా అతి కష్టం మీద తిరుగుతున్నాయని పేర్కొన్నారు. కూలర్లు పని చేయడం లేదన్నా రు. రాత్రి సమయాల్లో ఉక్క పోత భరించలేక ఇళ్ల ముందు చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా నిద్ర లేకుండా గడపాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలల కింద ట్రాన్స్‌ఫార్మర్ గద్దె నిర్మించినప్పటికీ ట్రాన్స్‌ఫార్మర్‌ను మాత్రం ఏర్పాటు చేయలేదన్నారు. లో వోల్టేజీ సమస్యను పరిష్కరించి ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు.

హౌస్ మీటింగ్

అంతర్గాం, మే 29: మండలంలో మూడో విడుత సామాజిక తనిఖీలో భాగంగా ఈ నెల 18 నుంచి 27 వరకు గ్రామపంచాయతీలలో నిర్వహించిన తనిఖీల తుది నివేదిక సమర్పించేందుకు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఇన్ హౌస్ మీటింగ్ నిర్వహించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్ రవీందర్ హాజరయారు. మండలంలోని జీపీల్లో విధానపరమైన లోపాలు, గణాంకాల తప్పులకు గాను రూ.5,476 రికవరికి ఆదేశించారు. 2023 ఏప్రిల్1 నుంచి 2024 మార్చి 31 వరకు చేసిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో ఏంఎ అలీం, ఏవీవో కొమురయ్య, జిల్లా అంబుడ్స్‌మెన్, శరత్‌కుమార్, హరికృష్ణ, ఆర్‌పీ రాఘవులు, ప్రదీప్, ఏఈ రాజ్‌కుమార్, ఏపీవో రమేశ్, ఈసీ అయూబ్‌ఖాన్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, డీఆర్పీలు ఉన్నారు.

వడదెబ్బ తో ఒకరి మృతి

కాల్వశ్రీరాంపూర్, మే29: కాల్వశ్రీరాంపూర్ కు చెందిన పెండెం నగేశ్(29) వడదెబ్బతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. నగేశ్ రెండు రోజులు ఎండలో తన ఇంటి పని చేసి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. బుధవారం ఉదయం ఇంటివద్ద మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన నగేశ్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని మాజీ సర్పంచ్ ఆడెపు శ్రీదేవిరాజు కోరారు.

హత్యకేసులో నిందితుడికి జీవిత ఖైదు

ఫర్టిలైజర్‌సిటీ, మే 29: రామగుండం లోని ముబారక్‌నగర్‌కు చెందిన సమ్మెట బాలమ్మ హత్యకేసులో అదే కాలనీకి చెందిన నగునూరి నరేశ్‌కు గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టీ శ్రీనివాసరావు జీవిత ఖైదుతో రూ. 500 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ప్రాసి క్యూషన్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ముబారక్‌నగర్‌కు చెందిన సమ్మెట తిరు పతితో నగునూరి నరేశ్‌కు పాత గొడవలు ఉన్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకున్న నరేశ్ 2019 మార్చి 1న తిరుపతి తల్లి బాలమ్మను గొడ్డలితో దారుణంగా నరికి హత్య చేశారు. తిరుపతి ఫిర్యాదు మేరకు అప్పటి రామగుండం ఎస్ఐ దత్తాత్రి కేసు నమోదు చేశారు. అప్పటి సీఐ, ప్రస్తుత సీసీ ఆర్బీ ఇన్‌స్పెక్టర్ బుద్దస్వామి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. అనంతరం ప్రస్తుత రామగుండం సీఐ అజయ్‌బాబు, ఎస్ఐ కే సతీశ్ ఆధ్వ ర్యంలో 14మంది సాక్షులను రామగుం డం కోర్టు డ్యూటీ ఆఫీసర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, కోర్టు లైజన్ ఆఫీసర్ కొత్త కొండ శంకర్ ప్రవేశపెట్టారు. ప్రాసి క్యూషన్ తరపు అదనపు జిల్లా న్యాయస్థాన ఏపీపీ టీ జ్యోతిరెడ్డి వాదనలు వినిపించారు. నగునూరి నరేశ్‌పై నేరం రుజువు చేయగా న్యాయమూర్తి నిందితుడికి జీవిత ఖైదు, రూ. 500 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

మిస్సింగ్ కేసునమోదు

పట్టణంలోని తిలక్‌నగర్‌కు చెందిన అబ్దుల్ రవూఫ్(30) కనిపించకపోవడంతో తండ్రి ఫిర్యాదు మేరకు గోదావరిఖని వన్ టౌన్‌లో మిస్సింగ్ కేసు నమోదైంది. కుటుంబ సభ్యులతో గొడవపడి మంగళవారం అర్ధరాత్రి ఇంటి నుంచి వెళ్లిన రవూఫ్ తిరిగిరాలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో మిస్సింగ్ కేసు నమోదు చేశామని ఎస్ఐ టీ శ్రీనివాస్ తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 8712656516, 9010072555లో సంప్రదించాలన్నారు.

నాగెపల్లిలో డీపీవో పర్యటన

మంథని రూరల్, మే29: నాగెపల్లి గ్రామాన్ని డీపీవో ఆశాలత బుధవారం సందర్శించారు. నర్సరీ, గ్రామీణ క్రీడా ప్రాంగణం, పల్లె ప్రకృతి వనం, సెగ్రిగేషన్ షెడ్, స్మశాన వాటికను పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీవో ఆరిఫ్ హుస్సేన్, కార్యదర్శి జుహీబ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-339514-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

వివాహితను మోసం చేసిన అధికార పార్టీ నేత

రామగిరి, మే 28: ఓ వివాహిత ను లైంగికంగా లోబర్చుకొని మోసం చేసి రూ. 5లక్షల నగదు, 5 తులాల బంగారంతో ఉడాయించిన కేసులో యూత్ కాంగ్రెస్ రామగిరి మండల అధ్యక్షుడు దాసరి శివకుమార్, అతని కుటుంబ సభ్యుల కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. తనపై తన కుటుంబ సభ్యులపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు కావడంతో తప్పించుకొని కుటుంబ సభ్యులతో సహా హైదరాబాద్‌కు ఉడాయించినట్లు సమాచారంతో ఆ దిశగా వారిని అరెస్ట్ చేసి రిమాండ్ చేసేందుకు పోలీస్‌లు వాకబు చేస్తున్నారు. శివకుమార్ చేస్తున్న అరాచకం అంత ఇంత కాదు. ఆ దుర్మార్గుడు చేస్తున్న అకృత్యాలపై ఆ పార్టీ నాయకులే విస్మయం చెందుతున్నారు. శివకుమార్ తన బ్లాక్ మెయిల్ రాజకీయం తో వ్యాపారులు, కాంట్రాక్టర్లను బెదిరించి డబ్బులు వసూలు చేయడం పరిపాటిగా మారింది. అంతేకాదు ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని, ప్రమోషన్ కల్పిస్తానని ఓ పోలీస్ కానిస్టేబుల్ వద్ద రూ.8 లక్షలు కాజేశాడు. బేగంపేట గ్రామ పరిపాలనలో తలదూరుస్తూ అభివృద్ధి పనులకు అడ్డుతగులుతుండం, విలేకరిగా అవతారం ఎత్తి సోషల్ మీడియా పేరుతో మార్ఫింగ్ ఫొటోలు, వీడియోలను వాట్సాప్ గ్రూపులో పెట్టి డబ్బులు కావాలని బెదిరించి చాలా మందిని డిమాండ్ చేసినట్లు తెలిసింది. గతంలో ప్రత్యర్థి పార్టీ నాయకున్ని హతమార్చే పన్నాగహంతో బిహార్‌కు చెందిన ఆయుధాల స్మగ్లర్‌తో చేతులు కలిపి తుపాకి కొనుగోలు చేయగా ముందుగా సమాచారం అందుకున్న మంచిర్యాల పోలీసులు శ్రీరాంపూర్ వద్ద అరెస్ట్ చేశారు. మంథని, రామగిరి పీఎస్ లో ఇప్పటికే పలు కేస్‌లు నమోదై ఉన్నాయి. ఈ క్రమం లో వివాహితను మోసం చేసిన ఘటన లో పోలీస్ లు శివకుమార్ కోసం వెతుకుతున్నారు.. దొరికిన వెంటనే రిమాండ్ చేసి కటాకటల్లోకి నెట్టానున్నట్లు సమాచారం.

అయ్యప్ప దేవాలయంలో చోరీ

పెద్దపల్లి టౌన్, మే 29: జిల్లా కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని దొంగ హుండీ తాళాన్ని ఇనుప చువ్వతో పగులగొట్టి అందులోని నగదు ఎత్తుకెళ్లాని ఎస్ఐ-2 మల్లేశ్ తెలిపారు. మల్లేశ్ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి దొంగ సీసీ కెమెరా ఉన్నదనే విషయాన్ని గుర్తించలేదు. ఏలాంటి బెదురులేకుండా హుండీలోని సొత్తును అపహరించాడు. ఆచూకీ తెలిసిన వారు 8712656506, 8712656507 నంబర్లకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

పెద్దాపూర్‌లో అగ్ని ప్రమాదం

జూలపల్లి, మే 29 : పెద్దాపూర్ శివారులో బుధవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. పెద్ద చెరువు కింద కొంతమంది రైతులు ధాన్యం, పశువుల మేత నిల్వ చేసుకున్నారు. పొలాల్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. స్థానిక రైతులు మంటల్ని చల్లార్చేందుకు ప్రయత్నించినా అదుపులోకి రాలేదు. చొప్పదండి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు మంటలను అదుపు చేసి చుట్టు పక్కల ప్రాంతాలకు వ్యాపించకుండా చర్యలు తీసుకున్నారని సంకెండ్ల లక్ష్మణ్, సీపెల్లి అంజయ్య, అయిల్ల రవి, కల్లెపెల్లి లచ్చయ్య, మామిడిపెల్లి చంద్రశేఖర్, వెలిచాల రమేశ్, చామనపెల్లి రాజు తెలిపారు.

చదువులో రాణిస్తున్న బ్రిలియంట్ విద్యార్థులు

మంచిర్యాల జిల్లా నస్పూర్‌లోని బ్రిలియంట్ హైస్కూల్ భవనం

ధర్మారం మే 29: పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంతో పాటు పలు జిల్లాల్లో నడుస్తున్న బ్రిలియంట్ విద్యాసంస్థల విద్యార్థులు.. చదువులో రాణిస్తున్నారు. పదో తరగతిలో మంచి జీపీఏలు సాధించడమే కాకుండా నవోదయ లాంటి కేంద్ర విద్యాలయాల్లో గణనీయమైన సీట్లు సాధిస్తున్నారు. గ్రామీణ విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమాన్ని అందించాలన్న లక్ష్యంతో.. ధర్మారం మండల కేంద్రంలో 1995లో తొలి సారిగా ఆంగ్ల మాధ్యమంతో కూడిన పాఠశాలను ఏర్పాటు చేసిన చైర్మన్ సత్యనారాయణ ఆ ప్రస్థానాన్ని అప్రహతీతంగా కొనసాగిస్తున్నారు. అనతి కాలంలోనే.. విద్యార్థులు తల్లిదండ్రుల నుంచి మంచి ఆదరణ పొందడమే కాకుండా.. లక్ష్యానికి అనుగుణంగా ముందుకు దూసుకెళ్తున్నది ఈ విద్యాసంస్థ. తక్కువ ఫీజుతో 36 మంది విద్యార్థులతో ప్రారంభమైన ఈ విద్యాసంస్థ ప్రస్తుతం పెద్దపల్లి ,జగిత్యాల, మంచిర్యాల జిల్లాలో అనుబంధ శాఖలను ఏర్పాటు చేసి.. నాణ్యమైన విద్యనందిస్తున్నది. జాతీయ స్థాయిలో పోటీపడేలా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఈ విద్యా సంవత్సరం నుంచే జేఈఈ, నీట్ ఫౌండేషన్ ఏర్పాటు చేస్తున్నది.

కార్పొరేట్‌కు దీటుగా బ్రిలియంట్ విద్యాసంస్థలు

30 ఏళ్లుగా దాదాపు